

పవని నిర్మల ప్రభావతి

శ్రీశైల పర్వత సానువులలోనుంచి వస్తున్న చల్లని గాలి. ఓషధులతో నిండిన రకరకాల చెట్లూ, మహావృక్షాలూ, లతలూ దల మీదుగా వీస్తున్న సుగంధభరిత మైన గాలి డాక్టర్ సుధాకర్‌ను ఓ విధ మైన దివ్యానుభూతిలో ముంచెత్తుతోంది. అనంతంగావున్న బిల్వ వృక్షాలూ, లేత రుపు రంగుతో వున్న వాటి చిగుళ్ళూ, అద్భుత దృశ్యంగా తోస్తోంది. హాట కేశ్వరానికి షుమారు పన్నెండు కిలోమీటర్ల దూరంలోవున్న చిక్కటి అటవీప్రాంత మది. డాక్టర్ సుధాకర్ ప్రత్యేకంతన పరిశోధనలకోసం, ప్రభుత్వ అనుమతి తోనూ, శ్రీశైల దేవస్థానం అనుమతి తోనూ, కేటాయించుకున్న ప్రదేశమది. అక్కడ విశాలమైన ఐదు గదులతో అంద మైన చిన్న బంగళా ప్రభుత్వమే ఆరు నెలల క్రితం నిర్మించి ఇచ్చిందతగాడి కోసం. ఓ జీపూ, జీపు డ్రైవరూ, ఇద్దరు నౌకరు కుర్రాళ్ళూ, ఓ వంటవాడు, ఓ గూర్ఖా వుంటారతగాడికోసం. బంగళా చుట్టూరా ఇనుప ముళ్ళతీగతో ఎత్తైన కంచె వున్నది. "ఇది అభయారణ్యం... అంటే ప్రొటెక్టెడ్ ఫారెస్ట్! ఇక్క ప్రభుత్వ అనుమతి లేనిదే, వృక్షా నరకటం నేరం. స్వేచ్ఛగా తిరిగేజింకలు లేళ్ళు. దుప్పులు, అడవి దున్నలు అడవి పందులు చిరుత పులులు నక్కలు వివిధజాతి పక్షులు, వేటినైనాసరే, వేటా టమే నేరమే! అంచేత ఇక్కడ అట సంపద. పశువులు, మృగాలూ, నిత్యనూ నంగా వున్నాయి. మనలాంటి నగరవాస లకు మనసు పులకించే ప్రకృతి ఇది.

సుధాకర్: మనిషి పాదం, అడుగుల విస్తరించినంతమేరా! భూమిమీద, ప్రకృ నాశనమైపోతోందీనాడు. నగరా నాగరికత పెరిగేకొద్దీ, మనిషిలో మా వత్వం నశించిపోతోంది. పూర్వం ఆ మానవుడు తన ఆహారంకోసం మాత్రమే ఆత్మరక్షణకోసం మాత్రమే పక్షుల్ని మృగాల్ని వేటాడేవాడు. తనకోచిన గూడు నిర్మించుకొందికి మాత్రమే వృక్షాల్ని నరికేవాడు. ఈనాడిలాకాదు. మనిషి ఆక రుచులకు పక్షుల్ని, పశువులూ

లూ క్రిమికీటకాలూ-ఒకటేమిటి? సాటి మనిషి తప్ప. మిగతా అన్ని జీవరాసులూ బలిచేస్తున్నాడు. మానసికమైన [illegible] కాలుష్యాన్ని నిర్మింపజేయటంతో గళ, అడవుల్ని అడవుల్ని నరికింపజేస్తోంది. వర్షాలు తగ్గిపోయాయి. పంటలు కరువు.... భూమిలోని ఖనిజ సంపద అంతా మానవుడి విచ్చలవిడి అవసరాలకూ [illegible] న్యమూ. వ్యాధుల్ని కొల్పోయే భద్రతా రాహిత్యమూ ఏర్పడుతోంది. భూకంపాలు కాలవర్షాలు, సముద్రపు పొంగులూ. ప్పెనలూ వాటి ఫలితమే!

గాలి, నీరు, ఆహారం. మనిషి రక్తం గూడా మలినమైపోతున్నాయి సిటీలలో. ధ్వనికాలుష్యం, వాతావరణ కాలుష్యం. మలినమైపోయింది. ఇది ఇలాగే కొనసాగితే మరో అర్థ శతాబ్దంలోగా. ఏందులకూ ఈ కాలుష్యాలను ఎదుర్కొనే శక్తి వుండదు. మనుషులు వ్యాధిగ్రస్తులూ హీనులూ. అల్పాయుష్కులూ అయి. మానవజాతి పశుపక్ష్యాదులకున్న శక్తి గూడా లేని స్థితిలోకి దిగజారిపచ్చు

డాక్టర్ సుధాకర్! నువ్వు నాశిష్యుడివి స్టూడెంటువి. నా ఆశయాలనూ, ఆలోచనలు అర్థంచేసుకోగలిగిన మేధావివి. అందుకే నేనీ మహత్తర కార్యక్రమాన్ని నీమీద పెడుతున్నాను. నువ్వు నిర్వహించి జయం సాధించగలవన్న దృఢవిశ్వాసం నాకుంది. నీకు అన్ని వసతులూ, ప్రభుత్వ సాయంతో, నా పెట్టుబడితో కల్పిస్తానునీకనువైన ప్రదేశాన్ని ఎన్నిక చేస్తాను. నీ ప్రయోగం ప్రారంభించు. గాలినీ, నీటినీ వాతావరణ కాలుష్యాన్ని నివారించే "బాక్టీరియా"ను నువ్వు కనుగొనాలి. మని జన్మభూమిని. రాబోయే తరాల్నీ నువ్వు. నీలాంటి యువ సైంటిస్టులు [illegible] త్వంగా ప్రసిద్ధిచెందిన ఈ శ్రీశైలపర్వత సానువులు నీకు అనుకూలమైనవి .... గో ఎహెడ్!"

సుధాకర్ ఉలిక్కిపడ్డాడు. ఆ మాటలు మరల మరల ప్రతిధ్వనించాయి. ద్వారా [illegible] గురువు. ప్రఖ్యాత సైంటిస్ట్ అయిన డాక్టర్ శివశంకరన్ వి ఆజ్ఞ న ఉద్యోగ తనకి చేశాడు డాక్టర్ శివశంకరన్, "వాతావరణ కాలుష్యాలను అరికట్టటంలో సైంటిస్టుల పాత్ర" అనేవిషయమైచర్చించటానికి అంతర్జాతీయ సైంటిస్టుల సమావేశానికి హాజరై, తిరిగివస్తూ విమాన ప్రమాదంలో మరణించాడు. అదే విమానంలో వుండిన తనూ, మరో ఇద్దరు పారాచూట్ల సాయంతో-కొనప్రాణాలతో బయటపడి బ్రతికారు డాక్టర్ శివశంకరన్ ఆజ్ఞమేరకు, తనిక్కడకు వచ్చాడీరోజు. తనూ ఆ విమానప్రమాదంలో మరణించి వుంటే, శివశంకరన్ కోర్కె. కోర్కెగానే మిగిలిపోయేదేమో! తను బ్రతికాడు అంటే తన మహత్తర కార్యక్రమం అమలు జరిపేందుకే బ్రతికాడు....

ఐదు గదులలో పెద్దదీ, విశాలమైనదీ అయినగది లేబొరేటరీ. మరోగది వంటకీ, డైనింగ్ రూంకీ కేటాయించబడింది. మరో గది, బెడ్‌రూం కమ్ గెస్ట్‌రూంగామార్చాడు మరోరూం నౌకర్లకి ఇంకో రూంలో, తన ప్రయోగశాల కవసరమైన ఆకులూ, తీగెలూ మట్టి, నీరు, వేర్లూ వగైరా వస్తువముదాయం భద్రపరచేందుకు. పెట్టెల్లో చిన్న



...ండా, వరండా చివరగా బాత్‌రూం కిం ...టిన్ వున్నాయి. అప్పుడప్పుడూ ...న్నింగ్ కవతలగా జింకలు పరుగెత్తు ...యి. నక్కలు వూళలువేస్తుంటాయి. ...జీవ సహజ ప్రకృతి .... మనోజ్ఞమైన ...ప్రకృతి ఇది. "చెంచులు వచ్చారుసార్!" ...కరు కుర్రాడి మాటలతో తృళ్ళిపడ్డాడు ...క్టర్ సుధాకర్. ఆలోచనలు కట్టిపెట్టి ...కండా చివరకు వచ్చాడు.

నలుగురు చెంచు యువకులు గోనెపట్టి ...ంచులలో సుధాకర్ కోరిన నమూనా ...ట్టి, ఆకులూ, వేర్లూ పట్టుకవచ్చారు విడి ...డిగా- అన్నీ చూశాడు.

"బావుంది" మెచ్చుదలగా అన్నాడు. ...ంచులు సంతోషించారు. డబ్బులిస్తూ ...ళ్ళీ అన్నాడు "ఇవన్నీ శుద్ధిచేసేందుకు ...చెప్పినట్లు చేసేందుకు. మీలో ఇద్దరు ...పు రండి. ఎల్లుండి మరోరకం దినుసులు ...వల్సివుంటే చెబుతాను. తీసుకవద్దురు ...నీ!" అన్నాడు. చెంచు యువకులు ...సంతోషంగా తలలూపి వెళ్ళిపోయారు. ...లపాలు, పంచెలు లంగోటీల్లాగా బిగించి ...ట్టి, నల్లగా బలిష్ఠంగా వుండే ఆ యువకు ...కు ఈ బస్తీబాబు ఢిల్లీనుండి వచ్చాడనీ, ...గొప్ప చదువు చదివాడనీ, తెలుగువాడే ...నీ, తెలుగువాడై వుండీ తెలుగులోనే ...హాట్లాడుతున్నాడనీ చాలా ముచ్చటగా ...వుంది. గౌరవంగా వుంది. తమ ...ళ్ళదగ్గ...గా వుండటం ఆనందాన్ని కలిగిస్తోంది.

"జీపు రెడీగా వుందిసార్! మనం ...ళ్దామా?" అన్నాడు డ్రైవర్

"పద"

"జీపు వెళ్తోంది" ముందస్తుగా పాల ...ధార, పంచధార చూశారు. శిఖరేశ్వరం ...వెళ్ళి, శిఖర దర్శనం చేసుకుని, సాక్షి గణపతికి మొక్కి, శ్రీశైల మల్లికార్జునుడి ఆలయంచేరారు. మల్లినాధుడికి శిరసా ప్రమొక్కి, భ్రమరాంబను దర్శించి, శివాజీ ద్వారంవద్ద అవాక్కుగా నిల్చుండి పోయాడు. ఏం దీక్ష? ఏం పట్టుదల ఆ మహోన్నతుడిది? ఆయనకు భవానీ ఖడ్గం ప్రసాదింప బడిందిక్కడేనంటారు చరిత్రకారులు. కొండల్లో నీళ్ళూరే అద్భుత ప్రకృతికి సాక్ష్యం సీతకుండం. వృద్ధ మల్లికార్జున శిరసుమీదిజలం ఓఆశ్చర్యం. విశాలమైన త్రిఫల వృక్షం, త్రిగుణాలకు సంకేతంగా, ఏం శిల్పం? ఏంసంస్కృతి? ఏం చరిత్ర! అహా!!

"ఇది నా దేశం! ఇది నా జన్మభూమి మహోన్నత సంస్కృతి, ఎంతటి అందమైన సంస్కారం ప్రవేశ్యావివుందీ భూమిలో! అయితే మానవుడి వెర్రి నాగరికత వాతావరణ కాలుష్యాలకు దారితీసి, భావితరాలకి స్వచ్ఛమైన నీటినీ, గాలినికూడా దూరంచేస్తోంది. ప్రస్తుతానికి డాక్టర్ శివశంకరన్‌కు అసిస్టెంటుగా వుంటూ, తనూ ఆయనా కలిసి రూపొందించిన ఫార్ములాతో వాతావరణకాలుష్యానికి తట్టుకొని ధృఢంగా జీవించగల "బాక్టీరియాను" కనుగొన్నాడు. ఇక ప్రస్తుత ప్రయోగంలో - వాతావరణ కాలుష్యాన్నంతటిని తనలోకి తీసుకుని, స్వచ్ఛమైన, శుద్ధపరచబడిన, అమలినమైన నీటిని, గాలిని మానవాళికి ప్రసాదించే "బాక్టీరియా" రూపొందాలి. దృఢ దీక్ష వుంటే అది కష్టసాధ్యమేమీకాదు. వృక్షాలలోని "కిరణజన్యసంయోగక్రియ" ఆధారంగానే-(అవి తమలోకి కార్బన్ డయాక్సైడ్ తీసుకుని, ప్రాణవాయువును విసర్జించినట్లుగా) ఈ తన ప్రయోగం

ప్రవిష్టమౌతోంది. ఈ ఫార్ములా ... ే. ఫ్యాక్టరీ పొగలతో, ఫ్యాక్టరీ ... విసర్జించలేక రసాయనిక పదార్థాల ..., డ్రైనేజీలలోని మలినాలతో, కలుషితమై పోతున్న నదీ జలాలు శుద్ధిచేయగలుగుతాయి." ఈ దేశపు అద్భుత సంస్కారాన్ని, సంస్కృతిని కాపాడుకోవాలంటే భావితరాలు ధృఢంగా వుండాలి.

"సార్. ఇంజనీర్లు వచ్చారండీ"

ప్రశ్నిస్తున్నాడు. ఆలయం బయట శ్రీశైలం ప్రాజెక్టు ఇంజనీర్లువేచివున్నారు.

ప్రఖ్యాత సైంటిస్టు తమ ప్రాంతం వాడని, అతగాడికి తమ చేతనైనంత సాయం చేయాలనీ తామంతా నిర్ణయించుకున్నామనీ చెప్పారు.. మానవ మేధకు అద్భుతనకలాటి ప్రాజెక్టు నిర్మాణంలో, ...తరాలకి సస్యశ్యామలమైన జీవితాన్ని అందించే మహత్తర ప్రణాళికలో తమ వంతు పాత్ర స్వచ్ఛందంగా చేస్తున్నా ఆ ఇంజనీర్లందరినీ చూచి ... "నా ఈ దేశంలో మానవత చావలేదు. జీవించి వుంది. ... సడల లేదు. సజీవంగా వుంది. ...ం నశించలేదు నిక్షిప్తంగా వుంది." అనుకున్నాడు సుధాకర్.

"మీ ప్రయోగాలకి మా ప్రాజెక్టు ప్రారంభంలో ఏదైనా అవసరమైతే కబురు చేయండి. మాలోఎవరమైనా సహకరిస్తాం" అన్నారు. ఇ.ఇ.

"థాంక్స్."

"రండి ప్రాజెక్టు చూద్దురుగానీ." సాదరంగా ఆహ్వానించారు.

ప్రాజెక్టు ప్లాన్ మొదలు, ప్రాజెక్టు ...వ్నల్స్-వివిధ దశల నిర్మాణం వరకూ, ...మ్మతరీతిలో, పసికుర్రాడికి పాఠంచెప్పే ...పద్ధగల మాస్టారిలా వివరించాడు. ...

యువ ఇంజనీరు సుధాకర్‌కి తానోభూతల స్వర్గంలో వున్నట్లునిపించింది. విదేశాలలో ప్రాజెక్టుల నిర్మాణం చూశాడు తను శివశంకర్‌తో బాటు. అక్కడ కంప్యూటర్ల మీదే జరుగుతుంది. ఎక్కువ పని యంత్రాల మీద ఆధారపడి వుంటుందంతా. ఇక్కడ అంతటి అభివృద్ధి, ఆర్థికావసరం లేదు. అయితే నేంగాక- కూలీనుంచి మేస్త్రీ వరకూ. మేస్త్రీనుంచి ఇంజనీరు వరకూ, ఇంజనీరు మొదలు ఎస్.ఇ. వరకు ప్రాజెక్టులోని అణువణులో లీనమైపోయారు. తమని తాము అంకితం చేసుకున్నారు. ప్రతి ప్రాజెక్టు నిర్మాణంలోనూ చిన్న చిన్న లోపాలూ- అపజయాలూ వుంటే వుండవచ్చుగాక, కానీ వాటి వెనక కృషిచేసే వ్యక్తులలో దీక్ష, తమపనిపట్ల అద్భుతగౌరవం నిస్సందేహంగా ఇమిడి వున్నాయనిపించింది. మనిషి మేధ, కృషి, దీక్ష, పంతసంకల్పమూ పునాదులుగా వున్నాయనిపించింది. ఈ పునాదులే ఈ దేశాన్ని రక్షిస్తున్నాయనిపించింది.

ఇంజనీర్ల దగ్గర శలవు తీసుకున్నాడు.

"ఫీము ని ...లను వగైరాలు రేపు చూద్దాం. బంగళాకు పోనీ." అన్నాడు సుదాకర్. హృదయం నిండుగా వుంది. పేదరికం వుందనీ. అజ్ఞానం వుందనీ- ఈ జన్మ భూమిలో జన్మించటం మాత్రం మహత్తర వరం అనిపించిందెన్నోమార్లు..

"ఇక్కడకు దగ్గర్లోనే ఓ స్వామీజీ వున్నారు సార్. ...ంతులు చెప్పగా విన్నాను, ఆయనీ రోజుకూడ వున్నారట. మరలా వెళితే, ఎటువెళతారో ఎవరికీ తెలీదు. దర్శనం చేసుకు వెళదామా? బాగా చదువుకున్నవారట మంచివారట. బుద్ధివుంటే చక్కగా మాట్లాడుతారట.

చేస్తుంటే మౌనం వహిస్తారట...." డ్రైవర్ అన్నాడు. చీకటి పడబోతోంది. కుతూహలం కలిగింది. వెళ్దాం పద."

చిన్న వెదురు గుడిసెలో దర్భాసనం మీద కూర్చొని వున్నారుస్వామీజీ. చామన ఛాయ దేహం. అజానుబాహు శరీరం, అప్పుడప్పుడే జుట్టుఅట్టలు కడుతోందేమో శిరసు మీద బిగించిన ముడి, సంస్కారం పుట్టి పడుతున్న చిరునవ్వు.

"నా పేరు డాక్టర్ సుధాకర్, కొన్ని ముఖ్యమైన ప్రయోగాల కోసం, ఈ ప్రాంతంలో గవర్నమెంటు సాయంతో బంగళా కట్టుకొని, లేబొరేటరీ పెట్టుకుని వున్నాను." తనని తాను పరిచయం చేసుకుంటూ అన్నాడు సుధాకర్.

స్వామీజీ చిరునవ్వునవ్వారు. నలభై ఐదేళ్ళలోపు వుండవచ్చు. దృఢమైన శరీరం కాబట్టి ముప్పైయిదేళ్ళలోపు వాడిలా కనిపిస్తున్నారు. ఇద్దరు చెంచుయువకులు, సుధాకర్ కి తుంగ గడ్డిపరిచారు కూర్చోవటానికి.

"సంతోషం, ఏం ప్రయోగాలు చేస్తున్నారు?" స్వామీజి సాదరంగా అడిగాడు. సుధాకర్ వివరాలు చెప్పాడు. తనగురువు గారైన శివశంకరన్ అభీష్టం చెప్పాడు.

చాలా గొప్ప సంకల్పం. మీకు అన్నివిధాలా ప్రకృతీ, భగవానుడూ తోడ్పడాలని. తోడ్పడుతారని ఆశీర్వదిస్తున్నాను. ఆశిస్తున్నాను. అయితే మిమ్మల్ని నిరుత్సాహ పరచేందుకు చెప్పటం లేదీమాట. మీకు ముందు జాగ్రత్త హెచ్చరికగా మాత్రమే చెబుతున్నానిది.... మీరు సహృదయంతో నా మాటల్ని అర్థంచేసుకుంటారా?" స్వామీజి అడిగారు.

"తప్పకుండా. మీలాంటి వారు చెప్పే మాటలు ఎంతో విలువైనవి." సుధాకర్ వినయంగా అన్నాడు.

మీ ప్రయోగాలు పూర్తిచేసి. మీసాధ్యాలు తయారయ్యే క్రమంలో మీరు చాలా జాగ్రత్త వహించాలి. ప్రలోభాలకు అతీతంగా వుండగలిగే మానసికస్థితికి ఎదగాలి."

"అంటే?" అయోమయంగా అడిగాడు సుధాకర్.

"పంచభూతాలు.... అంటే భూమి, నీరు, గాలి, అగ్ని, ఆకాశం అంతా కలుషితమైపోయి వుందీనాడు. వాతావరణ కాలుష్యం. అది మనదేశపు వరకునే కాదు, దేశ విదేశాల్లో మరింత ఎక్కువగా వుంది. అయితే ఈ వాతావరణ కాలుష్యం కంటే భయంకరమైనది మరొకటి ఏర్పడింది."

"ఏమిటది?"

"మానసిక కాలుష్యం. మనిషిలో పెచ్చు పెరిగిన స్వార్థం, ప్రలోభం, ఈజీమనీపట్లు, విలాసాల పట్ల మోజు.... అధికారదాహం.... ఇవన్నీ ధ్వని కాలుష్యం కంటే ఎక్కువగా మనిషి మెదడునూ, మేధనీ, యుక్తాయుక్త విచక్షణా జ్ఞానాన్ని మహోన్నత సంస్కార భావనల్ని కలుషితం చేసి, మింగి వేస్తున్నాయి. మనిషి నాగరికతలో ఉన్నత శిఖరాల్ని అధిరోహించాడు. అణుశక్తినీ, పరమాణువునీ కనుగొన్నాడు. ఆకాశగమనంలో గ్రహంతారాల్ని స్పృశిస్తున్నాడు. కాని.. అతనిలోనే అతనికి తెలియకుండనే పెరుగుతున్న మృగం.... క్రూరమృగం కంటే హీనంగా.. క్రౌర్యంగా అతగాడ్ని పతనం చేస్తోంది. అడవుల్ని నరికిపారేస్తున్నారు. ఎందుకు? ఫ్యాక్టరీలు స్థాపించటానికే కాదు. ఆ అడవుల్లోని అపార సంపా

దని విదేశాలకు తరలించి లక్షలు ఆర్జించటానికి. వృక్షాలు నరికే కూలీవాడికి గిట్టేది కూలి డబ్బులే. ఈ దళారీలకు దక్కేది లక్షలు.... కోట్లు ... ఇలాంటి కొదిమంది మూలవిరాట్టులే ఈనాడు దేశంలో సర్వ కాలుష్యాలనీ వెదజల్లుతున్నారు. భావితరానికి ద్రోహం చేస్తున్నారు." స్వామీజి ప్రశాంతంగానే అన్నారుకానీ, కొదిపాటి ఆవేశం తొణికిసలాడింది మాటలలో.

"మీరు..మీరు. అజ్ఞాతవాసం చేస్తున్న ఓ పార్టీ తాలూకు వ్యక్తా?" ఆశ్చర్యంగానో, అనుమానంగానో అడిగారు సుధాకర్.

స్వామీజీ నవ్వారు. "ఆ భయం మీకక్కర్లేదు. నాకేపార్టీ మీదా మోజులేదు. ఏ పార్టీ నాకునచ్చదు. కారణం అన్ని పార్టీలలోనూ సిద్ధాంతాలు గొప్పవిగానే వుంటాయి. ఆచరించే వ్యక్తులే అవి వక్రభాష్యం పట్టిస్తున్నారు. పోనండి పార్టీలో, రాజకీయాలూ, రాజకీయ నాయకులతో చర్చమన కెందుకు? నాక్కావలసింది, ఈ పుణ్యభూమిలోని ప్రకృతి, ఆ ప్రకృతి తల్లి ఒడిలో. "సర్వేజనాస్సుఖినోభవంతు" అనే ఆకాంక్షతో తపస్సు చేసుకుంటాము, మీ ఫార్ములా రూపొందితే, మీ మీద ఎన్నో వత్తిడులు రాగలవేమోననుకుంటున్నాను."

"ఎవరు తెస్తారు వత్తిడులు?"

"దేశ ప్రగతికంటే, తమ స్వార్థమే గొప్ప అనుకొనేవారు.. ఈ కాలుష్యాల నుంచి కాపాడే శక్తి మీరు తయారు చేస్తే తద్వారా తమవ్యాపారాలు తగ్గిపోతాయేమోనని భయపడే వారు, లేదా మీ ఫార్ములాని తమ వ్యాపారాలకనువుగా మలుచుకొని. ఇది ఏ కొద్ది మంది ధనవంతులకో మాత్రం లాభ్యమయేలా చూచి. తాము లక్షలు గడించేందుకు ఉబలాట పడేవారు. కాబట్టి జాగ్రత్తంటున్నాను అంతే!" నాతో చెప్పవలసింది అయిపోయి నట్లున్నారు స్వామీజీ.

"ఇంత సునిశిత పరిజ్ఞానం వున్న మీరిలా అడవుల్లోకి పారిపోయి వచ్చారెందుకు? ఈ పుణ్యభూమికి మీ మేధస్సు నుపయోగించి మా వంతు కృషి మీరుచేయకూడదా!" సుధాకర్ కొత్త చిరాగ్గా అన్నాడు.

"స్వామిజీ పకపక నవ్వాడు" నా వంతు కృషి నేను చెయ్యటం లేదని అనుకుంటున్నారా! భలేవారే! మీరు సైంటిస్ట్! నేను యోగిని. పొంది భౌతికమైన ప్రయోగాల, నాది మానసికమైన, ఆధ్యాత్మిక



మైన ప్రయోగశాల. ఈ దేహమే నా ప్రయోగశాల. నా దృఢమైన సంకల్పబలమేనా పరికరాలు. భూమిలో ఖనిజ సంపద పోయి శూన్యం ఏర్పడుతున్నట్లే, గాఢ్య ఆకర్షణ శక్తి ఆకౌర్భ్యాన్ని నింపుకోవటం భూమి సహ్యకోవటంలో ఏర్పడుతున్న అకాలభూకంపాలు. భూమి మీద వస్తు సముదాయాన్ని మింగి బ్యాలెన్సు కీపప్ చేస్తుంది.

అణుబాంబులు తయారయ్యాయి ... వృద్ధి చెందిన దేశాలలో. వాటిలో ఏవి పేలాయో, పేల్చబడటమో ఎదగటానికి రంగం సిద్ధం చేయబడుతోంది. అలా జరిగితే సృష్టి సర్వనాశనమై, తిరిగి సృష్టి ప్రారంభం కావటానికి, అందుకు అనుకూల వాతావరణం ఏర్పడటానికి కొన్ని వేల, లక్షల సంవత్సరాలు పట్టవచ్చు. ఇదంతా ఏమిటి? మనిషి స్వార్థమనే మానసికారోగ్యం కాదా? ఆ మానసిక స్వాస్థ్యాన్ని నేను సాధించ దలచాను!"

"వ్వాట్?" సుధాకర్ ఆశ్చర్యంగా అరిచాడు.

"అవును, అది నా ఏకాగ్రత, సత్సంకల్పం, సద్భావన సత్కామం, సచ్ఛీలంలో మంచి అభివృద్ధి వస్తుంది. అందుకను శైవ ప్రదేశంగా ఈ శ్రీశైల పర్వత ప్రాంతం నాకు తోచింది. మీలాంటి సైంటిస్టులు బాహ్య ప్రకృతిని లోబర్చుకొని, భౌతికంగా ఎంత అభివృద్ధి అయినా తేగలరు. కానీ, మనిషిలోని అంతర్ ప్రకృతిని కంట్రోల్ చేయలేని వాడు. ఆ అభివృద్ధి అంతా, ప్రపంచ నాశనానికే ఉపయోగపడుతుంది తప్ప, ప్రపంచ కల్యాణానికి దోహదం చేయదు. ఆ కంట్రోలింగ్ పవర్ రావాలంటే, మనిషి తనలోకి తను చూసుకోవాలి. అసూయ, ద్వేషం, స్వార్థం, తుడిచివేసి, వాటి స్థానాల్లో సహనం, ప్రేమ, ఆత్మవిశ్వాసం ప్రతిష్ఠింపబడాలి, ఇవి డబ్బుతో కొనగలిగినవి కావు. బాహ్య ప్రకృతి మంచి పొందగలిగినవి కావు. ఎవరికి వారు ఆ ఔన్నత్యాన్ని సాధించటమూ, తాము సాధించిన మార్గాన్ని ఇతరులకు బోధించి సుగమం చేయటమూ చేయాలి. నా ప్రయత్నమూ అదే. ఇది ఏ ప్రలోభాలకు లొంగనిది. మీ ఫార్ములా పూర్తయే సరికి దేశ విదేశాలలో స్వార్థపర శక్తులూ మిమ్మల్ని వేధించేందుకు, సాధించేందుకు సిద్ధపడతాయి. మీ కేర్ ఫుల్."

స్వామీజీ ఆ సమయం దన్నుల్లో లేచారు. సుధాకర్ లేచాడు.

"ఇంతకీ మీరెవరో...." కుతూహలంగా అడిగాడు.

"చెప్పటానికి అభ్యంతరమేం లేదు. నేనూ డాక్టర్ని. మా కుటుంబం పేదరికంతో వుండని, డబ్బు సంపాదిస్తే శాంతిగా వుండొచ్చనే భ్రమతో ప్రాక్టీస్ పెట్టాను. లక్షలు గడించాను. కుటుంబ సభ్యులందరికీ అన్ని వసతులూ సమకూర్చాను....కానీ.."

"కానీ?"

"ఎవరిలోనూ తృప్తి కనిపించలేదు నాకు. "ఇకచాలు" అన్న నిండుతనం గోచరించలేదు. బంగళాలు, కార్లు, టి.వి.లు దాటి.. ఇంకా ఇంకా ప్రపంచంలోని ధనమూ, విలాసాలూ తమకే, తమ ఒకరికే అందుబాటులోకి రావాలన్న "ఆశ" "కక్కుర్తి" చూశాను.. తలతిరిగిపోయింది. పేదరికాన్ని జయించవచ్చు, కానీ అన్నీ వున్నా, తృప్తిలేని ఈ మానసిక

పేదరికాన్ని జయించటం ఎవరి తరం? అనిపించింది. నా వాళ్లకి కావాల్సింది నా డబ్బు. అది సంపాదించే యంత్రంలా నేనున్నంతా కాలం.. వాళ్లు నన్ను గౌర విస్తారు.. లేనప్పుడు తమగురించి ఆలో చించరు.. నా చదువూ, కృషి అంతా ఒక్క నా కుటుంబాన్ని ఆర్థికంగా ఇంకా ఇంకా పెంచేందుకనా? దేశానికి నేనేమీ కానా? నాకు దేశం ఏమీ కాదా? అనిపిం చింది.. డబ్బు వాళ్లకిచ్చేశాను. కట్టుబట్ట లతో నేను బయట పడ్డాను. స్వచ్ఛమైన గాలి, నీరు, ప్రకృతి వున్నాయి కూడా. ఇలాంటి ప్రదేశాల్లోనే నా శేష జీవితం గడు పులో సర్వజనుల శ్రేయస్సుకు సంబం ధించిన కార్యక్రమం.. చేపడదామని నిర్ణ యించుకున్నాను. కార్యక్రమం చేపట్టేం దుకు ముందుగా, నన్ను నేను అమలినంగా తయారు చేసుకోవాలి. అందుకు తపస్సే మార్గం.. జనసమ్మర్దం లేనిచోటే ఏకా గ్రత కుదురుతుంది...."

"మీ వాళ్లొచ్చి మిమ్మల్ని బతిమా లరా? మళ్లీ రమ్మని."

"బతిమాలారు. ఎందుకట? మళ్లీ డబ్బు సంపాయించేందుకు. లేదా వారితో బాటు ఆ డబ్బు సుఖాలు నిర్వ్యాపారంగా అనుభవించేందుకు.... నాకిష్టం లేదు. భౌతిక మైన సుఖాలకి విలువ నివ్వవద్దన్నదే ఈ దేశపు అత్యున్నత సంస్కారం. అలా విలువ ఇచ్చిననాడు అసంతృప్తి తప్ప ప్రగతి సాధ్యంకాదు. ఈ భౌతిక సుఖాలకి అంతం లేదు.

అమెరికా, బ్రిటన్‌లాంటి సంపన్న దేశాల్లో అన్నీ వున్నాయి. కానీ అక్కడి వారిల్లో నూటికి ఒక్కడికూడా శాంతి లేదు. మనశ్శాంతి కోసం. మనదేశం పరుగెత్తుకు వస్తున్నారు. తమదేశంలో మనదేశపు యోగాసనాలూ, భజనలూ ఏకాగ్ర సాధనలూ ఆచరించే ప్రయత్నం చేస్తున్నారు. ఏమిటిదంతా?

" సుధాకర్ : ఒకనాడు సర్వప్రపంచమూ అజ్ఞానంలో, సెమనిద్దరలో మునిగి వున్నపుడు, మనదేశం జ్ఞానభిక్ష పెట్టిం దోయ్. నలందా, తక్షశిల.... విశ్వవిద్యా లయాలనుంచి విదేశీయులు జ్ఞానం తమ దేశాలకి పట్టుకెళ్లారు. భాస్కర గణి తంలో, ఈనాటి స్పుట్నిక్స్, రాకెట్స్‌కు సంబంధించిన మూలసూత్రాలున్నా యంటారు. లీలావతీ గణితంలో- ఈనాటికీ కనుక్కోబడని సెవెన్‌క్యూ బెజ్"కు మూలసూత్రమే ఒక శ్లోకంలో ఆమె వ్రాసిందని వింటున్నాం.... అటువంటి మహోన్నతజాతి ఏమైపోతోందీనాడు....



సర్వ ప్రపంచాన్ని జాగృతం చేసిన మనజాతి.... మనదేశం ఈనాడు నిద్ర లోకి, పెనునిద్దరలోకి జారిపోతోంది. భౌతిక సుఖాలవేపు పరుగులుతీస్తోంది. ఈ జమనాకి అంగలారుస్తోంది.... ఇది ధ్వనికాలుష్యాన్ని, వాతావరణ కాలు ష్యాన్ని మించిన మానసిక కాలుష్యం. మానసిక భావదాస్యం. ఇది అరికట్టటానికి నాలాంటి వారు అవసరం. ఇద్దరం జన్మిం చిందీదేశంలోనే. ఇద్దరి ధ్యేయమూ దేశ ప్రగతే.... ఎవరి మార్గాలలో వాళ్ళం పయనిద్దాం.... వీలైతే ఇద్దరం కలిసి కృషిచేద్దాం.... ఏకాగ్రత సాధించాక కని పిస్తాను.... వస్తా."

స్వామీజీ ఇక మాటలకు అవకాశం ఇవ్వకుండా చీకటిలో, చిక్కని అడవిలోకి నిర్భయంగా వెళ్లిపోయాడు. చెంచు యువ కులు గుడిసె దాటేవరకూవెళ్లి, తిరిగి వచ్చారు....

సుధాకర్‌కు ఏదో అద్భుతంలోనుంచి వర్తమానంలోకి వచ్చినట్టుంది....

"మరలా ఎప్పుడొస్తారాయన?" చెంచులకేసి చూస్తూ అడిగాడు.

"తెలీదు." అమాయకంగా చెప్పారు.

దీపులో బంగళాకి వచ్చేశారు.

o o o

ఆరు నెలలు గిర్రున తిరిగిపోయాయి. సుధాకర్ ప్రయోగాలు పూర్తికావచ్చాయి. ఇక సిద్ధాంతీకరించటమే తరువాయిగా వుంది. ఈలోగా ఐదారుమార్లు శ్రీశైలం ఆలయానికి వెళ్లివచ్చాడు. స్వామీకూడా కూడా కనిపిస్తారేమోనని పర్వతసానువుల్లో చూశాడు. ఏ మారుమూలనో గుహలకి వెళ్ళాడో.... లేక ఏ చిరుత అయినా....

"ఊహూఁ అలా జరగదు. ఆత్మ విశ్వా సం వున్నమనిషికి అదొక్కటే ఆయుధం. అదొక్కటే ప్రపంచాన్ని జయించే శక్తి ఇస్తుంది" అనుకున్నాడు.

"హలో సుధాకర్."

ఢిల్లీనుండి ఓ ఉన్నతాధికారుల బృందం వచ్చింది ఉదయాన్నే. పరస్పర పరి చయాలూ, నేరవాలూ అయ్యాయి. మోతీలాల్ ఆ బృందానికి నాయకుడు. అతగాడే సంభాషణ మొదలెట్టాడు.

"మీ ఫార్ములా తయారయిందను కుంటాము."

"ఆఁ! పేపర్లలో ఫేర్‌గా సిద్ధాంతీక రించటమే తరువాయి." సుధాకర్ గర్వంగా చెప్పాడు.

"గుడ్! మీ ఫార్ములా మాకివ్వమని కోరటానికి వచ్చాం. మేమంతా ఎరువుల ఫ్యాక్టరీలూ, మందుల కంపెనీలూ, దేశ



విదేశాలలో పేర్లు వున్నవాళ్ళం."

"మీరేం చేసుకుంటారా పార్ములా?" ఆశ్చర్యంగా అడిగాడు సుధాకర్.

"మీరు ప్లేన్‌గా అడిగారు. మేమూ ప్లెయిన్‌గానే చెబుతాం." హిందీలో అన్నాడు మిశ్రా. "మీ పార్ములాకు పాతిక లక్షలిస్తాం. మా వద్ద వుంచుకుని, అది మా వ్యాపారాలకు అడగరానివిధంగా విడుదల చేస్తాం"

"అంటే?"

"మరేం లేదు. అందరికీ అందుబాటులోకి వచ్చిందంటే మా కంపెనీలూ వ్యాపారాలూ దెబ్బతింటాయి. అంచేత ఏ కొద్దిమందికో దక్కేలా చేస్తే తద్వారా మాకు లక్షలు. కోట్లు గడించే అవకాశం వుంటుంది, మీకు పాతిక లక్షలు చాలవను కుంటే. మరో పాతిక లక్షలకు బేరం చెప్పండి ఇస్తాం. వ్యాపారమన్నాక వ్యాపారమే " అన్నాడు పిన్హా

"ఈ దేశంలోగానీ, దేశదేశాల్లోగానీ పేదలకి అవసరంలేదా ఇది? వారందరో ఈ కాయిష్యాలలోనే నాశనం కావాలా?" ఆవేశంగా అడగాడు సుధాకర్:

"గీతా వేంతంటోంది సుధాకర్? ఎవరి కర్మ వాళ్లదంటోంది" నవ్వాడు మోతీలాల్!


"వక్రభాష్యం చెప్పుకుంటే గీతైనా, ఖురేదైనా ఇలాగే వుంటుంది నేను నా ఫార్ములా అమ్మను. ఇది ప్రపంచ శ్రేయస్సుకోసం ఉపయోగిస్తానంతే" దృఢంగా అన్నాడు సుధాకర్.

"బృందం లేచింది. ఆల్‌రైట్, యువకుడివి. ఆవేశంలో వున్నావు. ఆలోచించుకోవటానికి టైమిస్తాం. ఈలోగా, నీకీ వనరులన్నా చేసిన ప్రభుత్వంలోని కొందరు పెద్దలు మావాళ్ళే. వాళ్ళచేత ఒత్తిడి గేస్తాం గోతాలో గోదీగా గొడ్డలితో సాధిస్తాం ఆంటే. ఏంచేస్తాం" కారులో వెళ్ళిపోయారు

తర్వాత నెల రోజుల్లో ఎన్నో విదేశీ కంపెనీలనుండి లక్షల. కోట్ల రూపాయల ఆఫర్లు! ఒత్తిడి వచ్చాయి. ప్రభుత్వం కూడా! ఈ ఫార్ములా ద్వారా కోట్ల డబ్బు వచ్చేట్లుంటే? వదులు కోవటం మంచిదా? కాదా? అన్న మీమాంసలోపడి! అది తేల్చేందుకు ఓ కమిటీవేస్తున్నాయి అనట కార వార్తలొస్తున్నాయి.

సుధాకర్‌కి విరాగ్గావుంది. ఆటగా వుంది.

ఈ ఆరునెలలు తను రాత్రింబవళ్ళు చేసిన ప్రయోగ ఫలితం వృధా కావలసిందేనా! స్వార్థాలకు బలికావలసిందేనా ' ఆనాడు స్వామీజీ చెప్పిన హెచ్చరిక



ఇంతగా నిజమౌతుందను కోలేదు. కానీ ఈనాడనిపిస్తోంది. ఫార్ములావి కాగితం మీద పెట్టరుగాక పెట్టరు. తనలోనే....తన తోనే పోయినా ఫర్వాలేదు. స్వార్థపరుల చేతికి మాత్రం చిక్కనివ్వడు.... తన గురువు శివశంకరన్ ఆశయం మాడిద పాలు చేయడు. అశాంతిగా వరండాలో పరిచయం చేస్తున్న సుధాకర్. పిలుపువిని త్రుళ్ళి పడ్డాడు.

"సుధాకర్." స్వామీజీ వరండా దగ్గరగా వచ్చేశారు. ఆరు నెలల్లో ఆయన అద్భుత తేజస్సుతో నిండివున్నాడు. బాగా పెరిగిన గడ్డం. జాల్లవస్త్రం. కౌపీనం మాత్రం ధరించివున్నారు. [illegible] అలాగే నిల్చిపోయింది. అదే చిరునవ్వు.

"ఆశ్చర్యంగా చూస్తున్నారేం?" స్వామీజీయే అడిగారు మళ్లీ.

"మీకోసం ఎన్నోమారు, ఎన్నో




ప్రదేశాల్లో వెదికాము. ఇప్పుడు హఠాత్తుగా చూచి ఆనందంతో నోటమాట రాలేదు." సంతోషంగా అన్నాడు సుధాకర్. ఇద్దరూ వరండాలో నేలమీద కూర్చున్నారు.

"ఎక్కడున్నారిందాకా?" కుతూహలంగా అడిగాడు సుధాకర్.

"పైకి బిలాల్లా కనిపించే ఎన్నో గుహలున్నాయి. లోపల విశాలంగా మంచి గాలి. వెల్తురూ. నీరూ. ఫలవృక్షాలలో వున్నాయి. అయితే ఆత్మ విశ్వాసమే ఆయుధంగా గాలించాలా గుహల్ని. కొన్ని రకాల వేర్లూ, కాయలూ కనుగొన్నాము. అవి తింటే కొన్ని రోజులవరకూ ఆకలి వేయదు. పుష్టితగ్గదు. సైన్స్‌లో "విటమిన్స్" లాగా పనిచేస్తాయి. మీ ప్రయోగం పూర్తయిందా?"

"ఆఁ:" నిర్లిప్తంగా అన్నాడు సుధాకర్. తనమీద వస్తున్న వత్తిడుల గురించి చెప్పాడు వివరంగా. ప్రభుత్వమే నిర్ణయించి తన ఫార్ములా తీసేసుకుంటే ఇక తాను చేయగలిందేమీ లేదని వాపోయాడు.

స్వామీజీ క్షణకాలం మౌనంగా, గంభీరంగా వుండిపోయారు. తర్వాత కర్తవ్యం స్ఫురించిన వాడిలా తల పంకించాడు.

"నిరాశపడకండి. నాకుతెలుసు. అలా జరుగుతుందనే అనుమానం నాకుంది.

కారణం ఏమంటె చట్టాలనైనా వక్రగతికి లాగే స్వార్థపర శక్తుల చేతుల్లో ఏదేశ బానిసత్వంకంటే ప్రమాదకరమైన బానిసత్వంలో, సుఖలాలసతలో మునిగిపోయి వుంటేదేశం.... దాన్నుండి మనం మీ ఫార్ములాని రక్షించాలి. భావి తరాల! ఈ విశిష్ట బీజాన్ని అందజేయాలి

శివాజీలాంటి వీరులకోసం అన్వేషించాలి. మీరు రూపొందించిన ఫార్ములాని కాగితం మీద పెట్టకుండా, మీ మనసులోనే శాశ్వతంగా ముద్రించుకోండి. పబ్లిసిటీ ఇవ్వకుండా దేశమంతటా పాకేలా, క్రమశిక్షణకు కావల్సిన యోగాసనాలతో కార్యక్రమం రూపొందించాడు. అయితే ఇక ఇక్కడ వుండకండి." నిస్వార్థంగా చెబుతున్న స్వామీజీ కంఠం ఖంగుమంది.

హఠాత్తుగా సుధాకర్ లేచాడు. కర్తవ్యం స్ఫురించినవాడిలా....

మీ తపస్సు పూర్తయిందాస్వామీజీ?" అన్నాడు.

"ఆ! ఇక ఆచరణకు పూనుకోవాలి. దేశమంతటా పర్యటిస్తాను. దేశభక్తినీ, స్వార్థత్యాగాన్నీ బోధిస్తాను. నాదైవం ఈదేశం. నాధ్యేయం ఈదేశం సర్వసంపన్నం.... భౌతికంగా మాత్రమే పారిశ్రామికంగా మాత్రమే కాదు........ మానసికంగా కావటమే. అందుకు నాకు అన్నివిధాలా తోడ్పడేవారి కోసం సమర్థ రామదాసులా అన్వేషిస్తూ తిరుగుతాను. నా అన్వేషణ ఫలిస్తుంది...."

"ఆగండి స్వామీజీ." సుధాకర్ ఆత్రంగా పిలిచాడు.

"ఏమిటి?"

"మీ ప్రథమ శిష్యుణ్ణి నేనే! ఈ చణమే స్వీకరించండి. ఈ నా మాతృభూమికోసం ఈ డాక్టర్ సుధాకర్, మీ పాదచ్ఛాయలలో నడుస్తాడు. పదండి వెళ్దాం."

స్వామీజీ- సుధాకర్ని కౌగలించుకున్నాడు క్షణకాలం..

వాళ్లిద్దరూ ఎక్కడికెళ్తున్నారో నౌకర్లకీ తెలియలేదు.

పదిహేను రోజులతర్వాత, ప్రముఖ పత్రికలన్నీ ప్రచురించాయి ఓ వార్త. శ్రీశైల పర్వత సానువులలో ప్రయోగాలు చేస్తుండిన డాక్టర్ సుధాకర్. ప్రయోగ ఫలితాలని వెల్లడించకుండానే, ప్రయోగశాలను చిందరవందరచేసి, ఏ బహుమతీ పొందకుండానే, ఎటో వెళ్ళిపోయాడనీ, అతగాడికి హఠాత్తుగా మతిభ్రమించటయే ఇందుక్కారణమనీ ఆవార్త సారాంశం.

అది చదివిన చాలామంది చదువుకున్న యువతీ యువకులుకూడా, భద్రతారణ్యంలోని మృగాల్ని చూచి భయపడి, మతిభ్రమించి వుంటుందని కొందరూ, మొరటులైన చెంచులు "శాతబడిచేసి వుంటారేమోనని కొందరూ, రాత్రింబగళ్లు ప్రయోగశాలలో ఒంటరిగా గడపటం వల్ల, మెదడు దెబ్బతిని వుండవచ్చునని కొందరూ వూహాగానాలు చేశారు. చేస్తూనే వున్నారు....

కానీ భావితరాలకోసం ఇద్దరూ యువకులు వేరొకమార్గంలో శ్రమించి.... తమ శ్రమనూ, దీక్షనూ నిక్షిప్తం చేస్తున్నారన్నది మాత్రం ఎవరి వూహకూ అందని విషయం. ★

